క్లుప్తంగా

స్వీపర్లు, స్కావెంజర్లను కార్మికులుగా గుర్తించాలి



నిజామాబాద్ సిటీ: ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు స్కావెంజర్లను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి వారికి ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఓమయ్య, అధ్యక్షుడిగా టి చక్రపాణి, ఉపాధ్యక్షులుగా రాధా, స్రవంతి, ప్రధాన కార్యదర్శిగా వసంత, కార్యదర్శిగా సోఫియా, ఉదయ ఎన్నికయ్యారు. సమావేశంలో కార్మికులు, సభ్యులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీతో ప్రజల్లో సంతోషం



నిజామాబాద్ సిటీ: పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్‌ను తెలంగాణ ఎరుకల గిరిజన కుల పోరాట సాధన సమితి నాయకుడు కోనేరు సాయికుమార్ కలిశారు. ఆదివారం జిల్లా పర్యటనలో ఉన్న ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నగరంలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మైనారిటీ నాయకుల పాదయాత్ర



నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో మైనారిటీ నాయకులు ఆదివారం నిర్వహించారు. నగరంలోని 46, 47, 48 డివిజన్లలో పాదయాత్రలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులను, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌ఖైసర్, అక్బర్ హుస్సేన్, ఆయూబ్ ఖురేషీ, సాబేర్ అలీ, మహ్మద్ ఇసా, రాంచందర్ గైక్వాడ్, దత్తు పాల్గొన్నారు.

బీటీ రణదీవే స్ఫూర్తితో ఉద్యమాలు



నిజామాబాద్ సిటీ: అఖిల భారత కార్మిక ఉద్యమ నేత బీటీ రణదీవే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకు ఉద్యమాలు సిద్ధం కావాలని సీఐటీయూ నాయకులు రమేశ్‌బాబు, నూర్జహాన్ అన్నారు. బీటీ రణదీవే వర్ధంతిని నగరంలోని సీటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్మికుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కిటారి రాములు, రాములు, ఇమామ్, కేద్రమ్మ, సురేశ్, విజయ్ పాల్గొన్నారు.

హిమోఫీలియా వ్యాధిపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: హిమోఫీలియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్‌క్రాస్ జిల్లా మాజీ చైర్మన్ నీలీ రాంచందర్ అన్నారు. ఆదివారం నగరంలోని మారుతినగర్‌లో ఉన్న స్నేహ సొసైటీలో హిమోఫీలియా సొసైటీ ఆధ్వర్యంలో వ్యాధితో బాధపడుతున్న వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం హిమోఫీలియా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. అనంతరం వైద్యుడు విజయానందరావు హిమోఫిలియాపై రాసిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, కరుణాకర్, రామకృష్ణ, మహమ్మద్ ఎజాజ్, గంగారాం, అంబరీష్ పాల్గొన్నారు.

ఆకుల కొండూర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

నిజామాబాద్ రూరల్: మండలంలోని ఆకుల కొండూర్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆదివారం శ్రమదానం చేశారు. రహదారి వెంట ఉన్న పిచ్చి మొక్కలు, గ్రామ శివారులోని పల్లె ప్రకృతి వనంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, ఎండిన ఆకులను తొలగించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమలలో కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



డిచ్‌పల్లి: కల్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు



డిచ్‌పల్లి: ఉత్సవ విగ్రహాలతో ఆలయ ధర్మకర్త, వీడీసీ సభ్యులు

కమనీయం.. రామువోరి కల్యాణం

- రామాలయాల్లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

సాక్షి నెట్‌వర్క్: శ్రీరామ నవమి సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. నగరంలోని ఖిల్లా రామాలయం, సుభాష్‌నగర్ రామాలయం, న్యాల్‌కల్ రోడ్డులో ఉన్న అయోధ్యనగర్ కోదండ రామాలయం, ఆర్యనగర్ రామాలయం, జెండా బాలాజీ ఆలయం, మాధవనగర్‌లోని సాయిబాబా ఆలయం, మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ఉన్న ఇందూరు తిరుమల క్షేత్రంలో, డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సాయిబాబా జన్మదినం సందర్భంగా మాధవనగర్‌లోని సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. డిచ్‌పల్లి, మోపాల్, ధర్పల్లి, సిరికొండ మండలాల్లో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు





కంఠేశ్వర్ న్యూహౌసింగ్‌బోర్డు కాలనీలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు



గుండారం కోదండరామాలయంలో..



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో..



మాధవనగర్ సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



దోలారోహణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ధర్మారం(బి)లో సీతారామస్వామి విగ్రహాలు



జక్రాన్‌పల్లిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సిరికొండ: కొండూర్‌లో దేవేరుల శోభాయాత్ర



సారంగాపూర్ ఆశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతి మంగళ్‌దాస్ మహరాజ్



సారంగపూర్ కోదండరామాలయంలో..



గుండారంలో అన్నదానం చేస్తున్న సభ్యులు



హైందవ సేవా సమితి ఆధ్వర్యంలో..



ధర్పల్లిలో కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు



పడకల్‌లో అన్నదానం నిర్వహిస్తున్న భక్తులు



హమాల్‌వాడి సాయిబాబా ఆలయంలో..



సిరికొండ: తాళ్లరామడుగు రామాలయంలో కల్యాణానికి హాజరైన భక్తులు



డిచ్‌పల్లి: ధర్మారం(బి)లో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తులు



నగరంలోని జెండాబాలాజీ ఆలయంలో..



ఆర్యనగర్ కోదండ రామాలయంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



బ్రహ్మపురి బడారాంమఠంలో దోలారోహణం

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



డిచ్‌పల్లిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



ధర్పల్లిలో..

డిచ్‌పల్లి/ ఇందల్వాయి/ ధర్పల్లి/ మోపాల్/ సిరికొండ: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. డిచ్‌పల్లిలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు కర్ని చంద్రకాంత్, వెంకటరమణ, సతీశ్‌రెడ్డి, నాయకులు రవీందర్‌గౌడ్, శ్యాంరావు, శ్రీనివాస్ గౌడ్, రమణ, విఠల్, సురేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు. ఇందల్వాయిలో పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కన్నె చిన్ను, నాయుడు రాజన్న, కుంట మోహన్ రెడ్డి, విష్ణు, భగత్ సింగ్, కేపీ రెడ్డి, సక్కీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్,



సిరికొండలో..



బోర్గాం(పి)లో..

పాల్ది గంగాదాస్, కర్క రంగారెడ్డి, పెంటన్న, మహేశ్, గంగాధర్, శ్రీకాంత్, నరేశ్, గణేశ్, సురేశ్, విఠల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని 5వ డివిజన్ బోర్గాం(పి)లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ యువ నాయకుడు దండు శ్రీకాంత్, రాజశేఖర్‌రెడ్డి, యాదల నరేశ్, తోట శాస్త్రి, గణేశ్ రెడ్డి, శివశంకర్, రచ్చ ఆనంద్, సునీల్‌కుమార్, చంద్రకాంత్ రెడ్డి, కల్లెడ గంగాధర్, రాకేశ్ గౌడ్, వెంకన్న, కల్లెడ సాయివర్ధన్ పాల్గొన్నారు. సిరికొండలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, రామస్వామి, నక్క రాజేశ్వర్, లింబాగౌడ్, బాబురావు, కిరణ్, రంజిత్‌రెడ్డి, లింబాద్రి, ప్రభాకర్, రాజేందర్, మారుతి, అజయ్, ఒడ్డెన్న పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	92,000	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	84,915	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
జిర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 ఆదిత్య-369-11.00
మ్యాడ్ స్క్వేర్-1.30, 7.30, 10.30
స్క్రీన్-2 రాబిన్‌హుడ్-1.30,7.30-శారీ-4.30
ఎల్‌వైఎఫ్-10.30
ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
స్క్రీన్-3 సికందర్(హిందీ)-11.00,1.40, 4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 సికందర్(హిందీ)-10.40, 4.35
ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ (3డీ ఇంగ్లీష్)-2.15, 8.10, 10.30
స్క్రీన్-2 ఎ మైన్‌క్రాఫ్ట్ మూవీ(3డీ ఇంగ్లీష్)-10.55
రాబిన్‌హుడ్-1.55
మ్యాడ్ స్క్వేర్-4.25, 10.10
సికందర్(హిందీ)-7.10
స్క్రీన్-3 సికందర్(హిందీ)-10.30, 1.30, 4.30, 10.35 ఎల్‌వైఎఫ్-7.30
స్క్రీన్-4 వృషభ-11.00 -శారీ-2.00
28సీ-4.50 -రాబిన్‌హుడ్-7.15
ఆదిత్య369-10.25

లలితామహల్ కోర్ట్, దేవి రాబిన్‌హుడ్
నటరాజ్ షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్

ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిపో మేనేజర్

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో మార్వాడీ యువమంచ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్-1 ఆనంద్ ఆదివారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కైలాష్ జీ జైన్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మంచిప్పలో ఓపెన్ జిమ్ ఏర్పాటు

మోపాల్: మండలంలోని మంచిప్ప రైతువేదిక పరిసరాల్లో గ్రామస్తుల కోసం ఎంపీ అర్వింద్ ధర్మపురి నిధులతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్‌కు రూ.4లక్షలు ఎంపీ నిధులు కేటాయించినట్లు స్థానిక నాయకులు పేర్కొన్నారు. జిమ్ ఏర్పాటుకు సహకరించిన ఎంపీ ధర్మపురి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారికి గ్రామ యువకులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



పిల్లల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి



మాట్లాడుతున్న జగన్ గురూజీ

మోపాల్: ప్రస్తుత రోజుల్లో పిల్లల పెంపకంపై తల్లిదండ్రులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని జగన్ గురూజీ అన్నారు. ఆదివారం మోపాల్ మండలం మంచిప్పలో ఉన్న జ్ఞానోదయ హైస్కూల్‌లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పిల్లల పెంపకంపై ప్రేరణ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జగన్ గురూజీ, మోటివేటర్ తిరునగిరి శ్రీహరి, మదం మహిపాల్ పిల్లల పెంపకం, పరీక్షల విషయంలో అపోహలు, భయం, పలు అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవశంకర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వాల్మీకి రామాయణ గ్రంథాల పంపిణీ

నిజామాబాద్ రూరల్: నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న రామాలయంలో ఆదివారం శ్రీరామనవమిని పుస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు భక్తులకు వాల్మీకి రామాయణం గ్రంథాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.